# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

గురువారం 08, జూన్ 2023 8 పేజీలు


## తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల అభివృద్ధికి కృషి చేస్తుంది

**రాష్ట్ర బి.సి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వంలో కులవృత్తులను అభివృద్ధి చేసేందుకు అనేక పథకాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వెనుకబడిన తరగతుల కులవృత్తులకు 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయ పథకాన్ని ఈ నెల 9న ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బి.సి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## తొమ్మిదేళ్లలో సాగునీటిలో ఎన్నో మార్పులు జరిగాయి

**- సాగునీటి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యాగార్డెన్‌లో జిల్లా నీటి పారుదల శాఖ ఆద్వర్యంలో బుధవారం జరిగిన సాగునీటి దినోత్సవ వేడుకలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో సాగునీటిలో ఎన్నో మార్పులు జరిగాయని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో, కుంటలలో పూడికతీయించి, నీటినిల్వ సామర్థ్యం పెంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే సాగునీటిలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. 2014 ముందు తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు అంతమాత్రంగానే ఉన్నాయని, కరువు వచ్చిన కాటకాలు వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారని, తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంగా సాగిందని, అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి అను బంధంగా ఉండే నీటి వనరులను అభివృద్ధి చేయడంలో సఫలీకృతమైందన్నారు.

2 లో..

## బీసీ కులవృత్తులకు... లక్ష ఆర్థిక సాయం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

**జూన్ 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**



*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ఈనెల 9వ తేదిన బీసీ కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి అన్నారు. బుధవారం రోజు హైదరాబాద్ నుంచి ఆమె బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థికసహాయం కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించడానికి జూన్ 9న సీఎం కేసీఆర్ లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని సీఎస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో లబ్ధిదారులకు సహాయం అందించాలని అన్నారు. బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్‌లైనలో చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్ధిదారుల ఎంపిక చేయా లని అన్నారు.

వివరాలు 2 లో..



## ఉత్సాహంగా బడిబాట



**విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు ఇంటింటా ప్రచారం**

**చింతగూడలో బడిబాటలో పాల్గొన్న మండల విద్యాధికారి**

వివరాలు 2 లో..

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంపే లక్ష్యంగా చేపట్టిన జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామాల్లో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ చిన్నారులతో సరదాగా గడుపుతూ ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లోనే మెరుగైన విద్యాబోధనతో పాటు మౌలిక వసతు లుంటా యని గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు అవగా హన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. ఉచిత పాఠశాల్య పుస్తకాలు, స్కాలర్‌షిప్ తదితర వసతులు కల్పి స్తామని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఈనెల 3న ప్రారం భమైన బడిబాట 17 వరకు నిర్వ హించ నున్నారు.

వివరాలు 2 లో..

## జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**





*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి ఆదివారం, మాదక ద్రవ్యాల నివారణ కమిటి సభ్యులతో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ చర్యలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

# బీసీ కులవృత్తులకు రూ. లక్ష ఆర్థికసాయం

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** జూన్ 9న లాంఛనంగా ప్రారంభిస్తామని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తర్వాత విచారణ చేపట్టి ప్రతీనెల దశల వారీగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, బీసీ కుల, చేతివృత్తుల వారికి అందించే ఆర్థిక సహాయం కోసం రఎండు సంవత్సరాల క్రితం జారీచేసిన ఆదాయ ధృవీకరణ పత్రం అంగీకరించాలని, కుల, ఆదాయం ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలతో జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి సూచించారు. జూన్ 20 వరకు ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్ధిదారుల జాబితా ఆమోదం పొందిన తర్వాత వెబ్‌సైట్‌లో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఆ జాబితా వరుస క్రమం ప్రకారం ప్రతీనెల 15వ తేదిలోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందని, స్థానిక ఎమ్మెల్యేల చేతులమీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జూన్9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు. అనంతరం మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ బీసీ కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా




వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ గ్రౌండ్ చేసి సదరు ఫోటోలు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈనెల 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతీ నియోజకవర్గానికి అదనంగా లక్ష రూపాయల నిధులు వైద్యశాఖ నుంచి విడుతల చేస్తున్నామని, పండుగ వాతావరణంలో వైభవోపేతంగా వైద్యశాఖ దినోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబర్చిన అధికారులకు అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. 24 జిల్లాల్లో కేసీఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన వైద్య కళాశాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులను వేడుకలకు ఆహ్వానించాలని, ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటి వెలుగు, కేసీఆర్ కిట్ లబ్ధిదారులు పాల్గొనేలా చూడాలని అన్నారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ, ఇతర పట్టాల పంపిణీ, బీసీ కుల వృత్తులకఉ ఆర్థిక సహాయం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో వెనుకబడిన తరగతుల కులవృత్తులు, చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభించడం జరిగిందని, అభ్యర్థులు ఫోటో, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ, ఆదాయ, రేషన్‌కార్డు, ధృవపత్రాలతో టి ఎన్ ఓబిఎంఎంఎన్ బిసి . సి జిజి. జివోవి. ఇన్ వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత వయోపరిమితి జూన్ 2వ తేది నాటికి 18 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల వరకు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు మించకుఉండా ఉండఆలని, ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు గత ఐదు సంవత్సరాల నఉంచి 50 వేలు అంతకంటే ఎక్కువ పొందిన వారు అనర్హులని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తులు జూన్ 6 నుంచి 20వ తేది వరకు చేసుకోవాలన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించడం, ఇంటి పట్టాల పంపిణీ తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్‌వో లోకేష్, ఆర్డీవో స్రవంతి, డిఆర్‌డివో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల అభివృద్ధికి కృషి చేస్తుంది

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి:** బుధవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు, సంగారెడ్డి నుండి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నారు హరీష్ రావు కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారులతో బి.సి కులవృత్తుల వారికి ఆర్థిక సమాయం, 2వ విడుత గొర్రెల పంపిణి, ఆరోగ్య దినోత్సవం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బి.సి.సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ ఈ నెల 9న సంక్షేమ సంబురాలలో భాగంగా బి.సి కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంతో పాటు 2వ విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం పథకంలో భాగంగా ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లి నియోజకర్గంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని, ప్రతి నెల దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు అర్హులైన అభ్యర్థులు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విచారణ చేపట్టిన లబ్దిదారుల జాబితా జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం పొందిన తర్వాత వెబ్‌సైట్‌లో ఉంచాలని, స్థానిక శాసనసభ్యులు చేతుల మీదుగా జాబితా వరుస ప్రకారం ప్రతి నెల పారదర్శకంగా ఆర్థిక సహాయం పంపీణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ బిజసి కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనెల 9న లాంఛనంగా కులవృత్తుల ఆర్థిక సహాయం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రతి నెల ఇవ్వడం జరుగుతుందని కళ్యాణలక్ష్మీ, మినహా ప్రభుత్వ పథకాల ద్వారా 50వేల రూపాయల కంటే ఎక్కువగా లబ్ది పొందని వారికి ఇందులో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 2వ విడుత గొర్రెల పంపీణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం మూనిట్‌ను గ్రౌండ్ చేసి వారి ఫోటోలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 14న నిర్వహించనున్న వైద్య దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి అదనంగా 1లక్ష రూపాయల నిధులు వైద్య శాఖ నుంచి విడుదల చేస్తున్నామని, పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచి అదికారులకు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులకు వేడుకలకు ఆహ్వానించాలని ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటి వెలుగు, కె.సిఆర్ కిట్ లబ్ధిదారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కల్టెకర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై
# కట్టుదిట్టమైన చర్యలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరువాయి :**జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై అధికారులు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి ఆదివారం, మాదక ద్రవ్యాల నివారణ కమిటి సభ్యులతో జిల్లాలో మాదకద్రవ్యాల నివారణ చర్యలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, గంజాయి సాగు రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నివారణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నివారణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినందుకు గంజాయి, డ్రగ్స్ రవాణా, వినియోగం నివారపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎలిపారు. వీటి వలన కలిగే నష్టాలను వివరిస్తూ పాఠశాలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడతో పాటు షార్ట్ ఫిలింల ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్‌పి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ , సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లలో సాగునీటిలో
# ఎన్నో మార్పులు జరిగాయి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** గోదావరి కృష్ణ తదితర నదులపై పెద్ద ఎత్తున



ప్రాజెక్టుల నిర్మాణం చెరువుల్లో మిషన్ కాకతీయ ద్వారా మట్టితీత పనులు హరిత హారంలో మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణ తదితర వాటిని చేపట్టడం జరి గిందని తెలిపారు. అనంతరం మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి నీటిపారుదల సిబ్బందికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయ కులు రాం కిషన్‌రెడ్డి, సాగునీటి అధి కారులు, ఆర్డీవో స్రవంతి పాల్గొన్నారు.



# ఉత్సాహంగా బడిబాట

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి:** ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లతో పాటుగా విద్యార్థులు ఆటోల్లో, ప్రైవేటు వాహనాల్లో వెళ్లి ఇబ్బంది పడుతున్నారని ప్రచారం చేస్తున్నారు. ఉపాధ్యాయులు, విద్యా కమిటి సభ్యులు, యువజన సంఘాల ప్రచారం బడిబాటలో భాగస్వాములు అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కారు బడులను బలోపేతం చేసేందుకు మన ఊరు -మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తుందని విస్తృత ప్రచారం చేస్తున్నారు.

**చింతగూడలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో బుధవారం మండల విద్యాధికారి గడ్డం బిక్షపతి పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్, ఇంగ్లీష్ బోధన, ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు రుచికరమైన మద్యాహ్న భోజనం అందిస్తున్నామని తదితర సౌకార్యల గురించి ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తు నాణ్యమైన విద్యను అందింస్తుందని బడీడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు తలండి లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ ఉమ, ఆయా పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం: గడ్డం బిక్షపతి,ఎంఈఓ,కాగజ్‌నగర్**

మండలంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం. ఉపాధ్యాయులందరూ ఇందుకు కృషిచేయాలి. బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తాం. .





ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఇంగ్లీష్ బోధన, నాణ్యమైన మధ్యాహ్న భోజనంతో పాటు మరెన్నో సౌకర్యాలు కల్పిస్తున్న విషయాలన్ని విద్యార్థులకు వివరిస్తున్నాం.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : కొమ్ము లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు**



ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తారు. విశాలమైన తరగతి గదులు, విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడే ఆట స్థలం ఉంటుంది. బడిబాట కార్యక్రమంలో గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులపై ప్రచారం నిర్వహిస్తున్నాం. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలి.

నిర్మల్ వార్త

# గందరగోళానికి దారితీసిన బీసీ రుణాల ప్రక్రియ

**- స్పష్టత లేని బీసీ రుణాలు...తలలు పట్టుకుంటున్న అధికారులు**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** ప్రభుత్వం బీసీ కుటుంబాల వారికి ఒక లక్ష రూపాయలు రుణం ఇస్తాం అని ప్రకటించడం బాగానే ఉన్న దానిలో పూర్తి స్పష్టత లేకుండా ఉందని, నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులవారికి చేతివృత్తుల వారికి ఒక లక్ష రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కానీ ఏకులం వాళ్ల దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టంగా చెప్పలేదని, గతంలో పెట్టుకున్న వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరోవైపు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొంతమందికి రుణాలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఎద్దేవచేశారు. గతంలోనే జిల్లా వ్యాప్తంగా 80 శాతం బీసీ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, వారిపట్ల ప్రభుత్వం ఎటువంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని అన్నారు. మరోవైపు ఎంబిసి కులాల పరిస్థితి మరీ ఘోరంగా ఉందని అన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 7 ప్రభాతవార్త :** జనగామ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డీవైఎస్ఓ ఆధ్వర్యంలో ఫుట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ కార్యక్రమం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల మైదానంలో ఫుట్‌బాల్ అకాడమి పిజికల్ డైరెక్టర్ సింగపురం మహేష్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంపు మే 1నుంచి 31నిర్వహించడం జరిగింది. బుధవారం ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విద్యాజ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రెవ.ఫాదర్ థామస్ కిరణ్ పాల్గొని మాట్లాడారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆడే విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ క్రీడలు ఎంతగాను నేర్పుతాయని అన్నారు. క్రీడలలో స్నేహాభావం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు జి.అనిల్‌కుమార్, తరుణ్‌కుమార్, సిహెచ్.జోయల్ ఇవాన్, జి.కృష్ణ, ప్రణయ్, డి.నితేజ్, జి.పహానికుమార్, బి.పవన్‌ను ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటి తాటికొండ రమేష్, తేజ, అఖిల్, చైతన్య, సాయి, హర్ష, కార్తిక్, అద్వైన్, వరుణ, అర్జున్ హర్ష, సంజయ్, ఆర్యన్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## మతిస్థిమితం లేక భార్యపై గడ్డపారతో దాడి



**రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త :** మతిస్థిమితం సరిగా లేని ఓ వ్యక్తి భార్యపై గడ్డపారతో దాడిచేసి తాను పొడుచుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అశ్వరావుపల్లి గ్రామానికిచెందిన పల్లెపు సత్తయ్య గత కొన్నాళ్లుగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో అతని కుటుంబ సభ్యులు గత సంవత్సరం క్రితం అతనికి హైదరాబాద్ ఆస్పత్రిలో బ్రెయిన్‌కు సంబంధించిన సర్జరీ చేసినప్పటికీ నయం కాక కొద్దిరోజులు మంచిగానే ఉంటే ఒక్కోసారి సైకోలా వ్యవహరిస్తు ఉంటాడని స్థానికులు తెలిపారు. ఐతే బుధవారం సత్తయ్య సైకోలా వ్యవహరిస్తూ అతని భార్య పల్లెపు సారవ్వపై గడ్డపారతో ఒక్కసారిగా తలపై దాడిచేసి గాయపరిచాడని, అనంతరం తాను గడ్డపారతో కడుపులో పొడుచుకున్నాడని వారు తెలిపారు. గాయపడిన వారిని స్థానికుల సాయంతో జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా వారి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎంకు ఆస్పత్రికి తరలించారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. కొడుకు పల్లెపు రాజు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మార్కెట్ సెక్యురిటీ గార్డులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలి



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 7 ప్రభాతవార్త :** మార్కెట్ సెక్యూరిటీ గార్డులకు జీవో ఎంఎస్ నంబర్ 21ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేసి ఈపీఎఫ్ ఈఎస్ఐల, నేరుగా మార్కెట్ కమిటీ నుంచి చెల్లించాలని తెలంగాణ వనయవసాయ మార్కెట్ కమిటీల సెక్యురిటీ గార్డ్స్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సూచనల మేరకు బుధవారం మార్కెట్ కార్యదర్శి జీవన్‌కుమార్ వినతిపత్రం అందచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు 25సంవత్సరాలుగా మార్కెట్ యార్డులో రైతుకు సేవలు అందిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా సెక్యురిటీ గార్డులు శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. ఇకనైనా వేతనాలు ఈపీఎఫ్ ఈఎస్ఐ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా మార్కెట్ కమిటీల ద్వారా చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మార్కెట్ సెక్యురిటీ గార్డ్‌యూనియన్ సభ్యులు షరీఫ్, రాంచందర్, వెంకటేష్, కిషన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన దుడ్డి సంతోష్ పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సామాజిక కార్యకర్త, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి తన వంతుగా 50 కేజీల బియ్యం సహాయంగా అంది ంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలి

**- బీజేపీ నాయకులు మోహన్‌రావు పటేల్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమాన్ని బుధవారం రోజు బాసర మండలం టాక్లీ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్‌రావు పటేల్ టాక్లీ గ్రామానికి వెళ్లి అక్కడ బీజేపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో గల ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను బోస్లే మోహన్‌రావు పటేల్ తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారితో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందాలని అన్నారు. దీనికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను వారికి అందజేసి పథకాలపై అందుతున్న లబ్ధిని వివరించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఉపాధిహామీ పథకం వినియోగించుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**సారంగాపూర్, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు అడెల్లి, అలూర్, బోరిగాం గ్రామాల్లో బుధవారం ఉపాధిహామీ పథకం పనులు పరిశీలించి, కూలీలతో మాట్లాడారు. అక్కడి వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం 100 రోజుల ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపె విలాస్, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, శ్యామల వీరయ్య, బడి పోతన్న, తిరుమల చారి, రాధకృష్ణ, నవీన్, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎంసిపిఐ(యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు

**నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త**

గత మూడు రోజులుగా నర్సంపేట పట్టణంలో జరుగుతున్న ఎంసిపిఐ(యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ముగిసినట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తిరిగి ఎన్నికైనా కామ్రేడ్ గాదగోని రవి తెలిపారు. ఈ ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్రంలోని 25 జిల్లాల నుండి 256 మంది ప్రతినిధులు 30 మంది సౌహార్థ ప్రతినిధులు పాల్గొని చర్చల్లో భాగస్వాములు అయ్యారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై 26 రకాల తీర్మాణాలను ప్రవేశపెట్టిన ప్రతినిధులు ఆమోదించారని అందులో ప్రధానంగా గత ఎన్నికల హామీలను పూర్తి అమలు చేయాలని, ఆక్రమణకు గురై అనరుల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పట్టాలు ఇవ్వాలని, ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టి అర్హులైన పేదల ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలి.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి

**-ఎంఈవో విజయ్ కుమార్**

జన్నారం, ప్రభాతవార్త

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. 3.06.2023 శనివారం రోజున నుండి బడిబాట కార్యక్రమం ముమ్మారంగా సాగుతుందని, దీనిలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలలో గల మన ఊరు మనబడి ద్వారా సమ కోరుతున్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ తరగతులు, ప్రభుత్వం విద్యార్థులకు అందించే రెండు జతల యూనిఫామ్స్, ఉచిత పాఠ్య పుస్తకరాలు, ఆరవ తరగతి నుండి పదోతరగతి వరకు



ఉచిత నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన పథకంలాంటి వాటిని వివరిస్తున్నారని, 10వ తరగతి ఫలితాల్లో మండలం నుండి ప్రభుత్వ కలమడుగు పాఠశాల నుండి 10జిపి సాధించడం జరిగిందని, ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పోలీల్లో జిల్లా నుండి 57 మంది సెలెక్ట్ కాగా 26 మంది విద్యార్థులు మన మండల్ నుంచి ఉండడం విశేషమని, సుమారు 40 మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో ఎన్నికైనట్టు ప్రతి ఒక్క తల్లిదం డ్రులకు తెలియజేయాలని తెలియ జేస్తున్నారు. కావున తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించ వలసిందిగా మండల విద్యాధికారి బడిబాట కార్యక్రమంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకి ఆర్థిక సహాయం

జన్నారం, ప్రభాతవార్త



కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సమాయం అందించారు. మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పురం శెట్టి మమత కిడ్నీ వ్యాధితో బాధపడుతూ నిరుపేద కావడంతో ఆర్థిక సహాయంగా దాతల కోసం ఎదురుచూస్తున్నాదని తెలుసుకున్న మండల కేంద్రంలోని జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో పదవతరగతి పూర్తి చేసిన 1994-1995 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు బుధవారం రోజున మమత ఇంటికి వెళ్లి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇదే విధంగా దాతలు ముందుకు వచ్చి సమాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే జ్యోతి, శిరీష్, శ్రీనివాస్, మోహన్, రమేష్, మల్లయ్య, సురేష్, చంద్రమౌళి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు ప్రారంభం

దండేపల్లి, ప్రభాతవార్త



ఆర్జిపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి జన్మదినం సందర్భంగా బుధవారం వినయ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఏరానపటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల మ్యాదరిపేట గ్రామానికి చెందిన కోటగిరి ప్రశాంత్(టెక్కర్) దంపతులకు ఆడ బిడ్డ జన్మించగా వారికి ప్రోత్సాహకంగా 5000 వేల రూపాయలు వినయ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కన్వీనర్ గడ్డం త్రిమూర్తి సభ్యులు సిరికొండ నవీన్, నీలం వంశీ కృష్ణ, పురెళ్ళ అభిలాష్, గుర్రాల గోపాల్, బోడకుంటి రమేష్, మురుకుంట్ల శరత్, బిళ్లకూరి మహేష్ అందించారు. ఈ సందర్భంగా త్రిమూర్తి మాట్లాడుతూ వినయ్ స్వచ్యంద సేవా సంస్థ ద్వారా సేవ కార్యక్రమాలను కొనసాగిస్తామని వివరించారు.

## విద్యుత్ తీగ తగిలి వృద్ధురాలి మృతి

దండేపల్లి, ప్రభాతవార్త



ఇంటి ముందు స్తంభం మీది నుండి తెగి పడిన తీగ తగిలి వృద్ధురాలు మృతి చెందింది వివరాల్లోకి వెళితే దండేపల్లి ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దుర్గం చిన్నక్క(70) బుధవారం ఉదయం లేచి ఇంటి ముందుకు రాగా స్ధంభం పై నుండి కరెంటు తీగ తెగి పడ్డది ప్రమాదవశాత్తు తీగ తగిలి అక్కడిక్కడే మృతి చెందింది మృతురాలు మనువడు దుర్గం అర్జున్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కె.ప్రసాద్ తెలిపారు.

## మందమర్రిలో కబ్జాకు గురైన చెరువులలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న చెరువుల పండుగ

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలోని చెరువు భూములను కబ్జా చేస్తున్నారని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, స్థానిక అధికారులకు కంప్లీట్ ఇచ్చినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అలాగే వివిధ దినపత్రికల్లో వార్తలు వచ్చినప్పటికి కూడా అదికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది స్థానిక అధికారులను ఎన్నిసార్లు కలిసినప్పటికి కబ్జాదారులకు నోటీసులు ఇచ్చాము అని సమాధానం చెబుతున్నారు తప్ప కబ్జాదారుల పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అలాగే ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. ప్రజలు పన్నులతో జీతాలు పొందే అధికారులు ప్రభుత్వ భూమిని రక్షంచడంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు అని ప్రజలు అంటున్నారు. కబ్జాదారులు వాళ్ళ ఇషష్టానుసారంగా కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ఇప్పటికైనా మందమర్రి చెరువుల భూముల పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## మందమర్రి పట్టణానికి చెందిన సాయిరాంకి జాతీయ గౌరవ పురస్కారం

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియాలోని విద్యాసాగర్‌కి చెందిన దుర్గం సాయిరాం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ కమిషన్‌ఓ ఇండియా సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తుఆన్నడు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్, నేషనల్ యాంఈ కరప్షన్ కమిషన్ సంస్థలు సాయిరామ్ చేసిన సేవలను గుర్తించి పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో సోమవారం రోజున హ్యూమన్ రైట్స్ చీఫ్ వి.పి.సింగ్ నటి ఎంపీ జయప్రద చేతుల మీదుగా జాతీయ గౌరవ పురస్కారం 2023 అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న మొట్టమొదటి తెలంగాణ వాసిగా సాయిరాం పేరు ప్రఖ్యాతలు గడించారు. సాయిరాంను పలువురు అభినందించారు.



మంచిర్యాల వార్త

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పోలీసు శాఖ పాత్ర గుర్తించదగినది

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి తొమ్మిది సంవత్సరాములు పూర్తయి పదవ సంవత్సరంలో అడుగుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకకలలో పోలీసు శాఖకు సంబంధించిన సురక్ష దినో త్సవం ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలో గల పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో మంగళ వారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో జిల్లా జడ్పీ ఛైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొని కళాజాత బృందాల నడుమ పోలీసు శాఖకు అందించిన అభివృద్ధి తెలియజేసూతన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెండవ బెటాలియన్ కమాండెంట్ వేణుగోపాల్, అదనపు ఎస్పీలు ఎస్ శ్రీనివాస్‌రావు, సమైజన్‌రావు, డీఎస్పీలు ఉమేందర్ సీహెచ్ నాగేందర్ సిబ్బంది పీపీలు పాల్గొన్నారు.

## నియామకాలు, వాలంటీర్లు లేక పాఠశాలలు నడిచేదెట్ల ?

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




మన ఊరు-మనబడి, మనబస్తీ- మనబడిబాట లాంటి కార్యక్రమాలతో మరో పక్క ఆంగ్ల మాధ్యమ పాఠశాలల ఏర్పాటుతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గణనీయంగా పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం, కనీసం విద్యా వాలంటీర్లను కూడా నియమించకపోవడం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటకం రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలల నుంచి చాలా మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం పొందారని, సరిపోయే ఉపాధ్యాయులు లేక కనీసం విద్యా వాలంటీర్లు లేక ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రవేటు వైపు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యను కాపాడుకోవాలన్నారు. పాఠశాలల్లో స్కావెంజర్‌లు లేక పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం కాకుండా ఉండాలంటే స్కావెంజర్‌లను నియుక్తి చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. సెలవు నిబంధనలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు వర్తింపు చేసినట్లుగా బడిబాటలో పాల్గొంటున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేస్తూ ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. టీఆర్ఎస్ నిర్మల్ జిల్లా శాఖ సమావేశం జిల్లా అధ్యక్షులు గడ్డం భూమన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బాలసాని మల్లేష్ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయానందరావు, రాష్ట్ర కార్యదర్శి గంగుల రణధీర్, జిల్లా నాయకులు రాజు, అతీఫ్, ఒమద్, పవన్, కుదురు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ఆదివాసుల జోలికి వస్తే తాటతీస్తాం..

**తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు**

**కోట్నాక్ విజయ్**



**చింతలమానేపల్లి , ప్రభాతవార్త :** మండలంలోని డబ్బా గ్రామంలో మంగళవారం ఆదివాసి మహిళలపై జరిగిన అత్యాచారము ఘటనపై జిల్లా తుడుందెబ్బ అధ్యక్షుడు కోట్నాక విజయ్, ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ సిడం గణపతి, సిర్పూర్ తాలూకా అధ్యక్షుడు గేడెం నాగేష్ బుధవారం సందర్శించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రషీద్ అనే ముస్లీం వ్యక్తి ఆదివాసి మహిళపై అత్యాచారం చేయడానికి ప్రయత్నఇంచగా ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి రషీద్‌ను పట్టుకొని కాళ్లు చేతులు కట్టేసి చితకబాదారు అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు హుటాహుటిన నాలుగు గంటల ప్రాంతంలోనే వచ్చి రషీద్‌ను, మహిళను తీసుకెళ్లడం జరిగింది. ఎవరికి తెలియకుండా చెప్పకుండా మహిళను తీసుకెళ్లడం ఏంటని విజయ్ ప్రశ్నించారు. ఆమెను తీసుకెళ్లి చంపుతామని బెదిరిస్తూ భయాందోళనకు గురిచేశారు. ఇప్పటి వరకు బాధితురాలు ఆచూకి తెలియడం లేదని ఆరోపించారు. నిందితుని పోలీసులు పూర్తిగా మద్దతిస్తున్నారని తుడుం దెబ్బ ఖండిస్తుందన్నారు. ఆదివాసులకు ఏమైనా జరిగితే పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆదివాసీలను టచ్ చేస్తే నాగు పాముల కోసం వస్తుందన్నారు. ఆదివాసుల మహిళల, అమ్మాయిల మీద జోలికి వస్తే తాటతీస్తామని హెచ్చరించారు. రషీద్‌ను రెండు రోజులలో జైలుకు పంపకపోతే పెద్ద ఎత్తున తుడుందెబ్బ ఆధ్వర్యంలో పోలీసులు ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, కొలవార్ అధ్యక్షుడు బుర్రి నీలయ్య, ఆదిలాబాద్ విద్యార్థి సంఘం నాయకులు, డబ్బా ఆదివాసి నాయకులు కుంరం నారాయణ, సిడం బిక్షపతి, ఆత్రం బాపురావు, కుంరం దినేష్, కుంరం నాగేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంలోగా మన ఊరు మనబడి పనులు పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్**

**చాహత్ బాజ్‌పాయి**





**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో , ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంలో జిల్లాలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాలులో విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో మన మూరు మన బడి పనుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో ఎంపికైన పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, త్రాగునీరు, ద్యూయల్ బెంచీలు, ప్రహరిగోడల నిర్మాణం, పాఠశాలలకు రంగుల పనులను పూర్తిచేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, కడియంలు శంకుస్థాపన చేసి తట్టమట్టి తీయలే..!

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



**స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 7 ప్రభాతవార్త :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు అప్పటి టీడీపీ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రిగా ఉన్నటువంటి కడియం శ్రీహరి స్టేషన్‌ఘన్‌పూర్ దేవాదుల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి తట్టమట్టి కూడా తీయలేదని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య విమర్శించారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని మా గార్డెన్‌లో ఇరిగేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సాగునీటి దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 3ప్రకారం శాంతియుతంగా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించిన రాష్ట్రంలో గత 9సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న తరుణంలో రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఈనెల 2నుంచి 21వ తేదీవరకు జరుపుకోవడం జరుగుతుందన్నారు. సాగునీటి రంగంలో రాష్ట్రం గణనీయంగా పురోగతికి సాధించిందని పేర్కొన్నారు. అందుకే ఉత్సవాలు ఊరంతా ఒక పండుగ వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. గతంలో ముసురు పడితేనే తెగిపోయిన చెరువులు ఉండేవని, వర్షపు నీరును ఒడిసి పట్టాలనే సంకల్పంతో చెరువులు మరమ్మతులు, రిజర్వాయర్లు నిర్మాణం చేయాలని సీఎం కేసీఆర్ ఆలోచించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 504చెరువులకు గాను 467చెరువులను మరమ్మతులు చేసి వాటిలో సాగునీరు నింపడం జరిగిందన్నారు. హరితహారంలో భాగంగా 260కోట్ల మొక్కలు పెంచడంతో ఏడుశాతం అడవులు పెరిగి వర్షాలు కురుస్తున్నాయని వివరించారు. రాజవరం, ఘనపూర్, చాగల్లు కలుపుకుని ఏడు కిలోమీటర్ల ఆయకట్టు నిర్మాణం చేపట్టామన్నారు. చంద్రబాబు, కడియం శ్రీహరి హయాంలో 2003లో దేవాదులకు శంకుస్థాపన చేసి 15నెలలైనా తట్ట మట్టి తీయలేదని, స్వయంగా తానే పిండాలు పెట్టడం జరిగిందన్నారు. తాను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌ను కోరగా కొంతమేర పనులు ప్రారంభించి నత్తనడక నడుస్తుంటే సీఎంకేసీఆర్ రిజర్వాయర్ రీ డిజైనింగ్ చేయించి వంద టీఎంసీలు ఘన్‌పూర్‌కు సాగునీరు అందించారని తెలిపారు. రానున్న రోజుల్లో సొరంగమార్గం నుంచి నీరు అందుతుందని, తన హయాంలోనే నియోజకవర్గంలో లక్షా 37వేల ఎకరాలు సాగునీరు అందించడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాలను ప్రతిశాఖ పరంగా ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎల్‌పీవో వెంకటప్రసాద్, ఆర్ఐ అర్జున్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఈఈ ఎం.వినయ్‌బాబు, డీఈఈ సంపత్‌కుమార్, ఎం.శేషగిరి, ఎల్.రామకృష్ణ, శ్యామ్, ఏఈ యాసర్, సీఐ సంతోష్ ఫాల్గొన్నారు.

## బుద్ధ విగ్రహాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ



**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :** సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో ప్రతిష్ఠించిన బుద్ధ విగ్రహాన్ని బుధవారం రోజున ఎమ్మెల్సీ దండె విఠల్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు పర్యాటకు కేంద్రంగా మారుతుందని అన్నారు. నాగమ్మ చెరువు కట్టపై త్వరలో విగ్రహాలను ఆవిష్కరించడానికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సొంత నిధులతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనేరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీకృష్ణ, మంలడ కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, చీలపెల్లి సర్పంచ్ బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ తోట మహేష్, వార్డు సభ్యులు ఇఫాత్ హుస్సేన్ మెయిజ్, బీఆర్ఎస్ నాయకులు మెరాయి తిరుపతి, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**కౌటాల, ప్రభాతవార్త :** మండలంలోని కోయగూడ గ్రామానికి చెందిన నైతం సాగర్ (22) పురుగుల మందు తాగి ఆతన్మత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు సాగర్‌కు పెళ్లి చేసేందుకు సంబంధాలు చూస్తున్న తరుణంలో తను ఓ అమ్మాయిని ప్రేమించానని తల్లిదండ్రులకు చెప్పడంతో తల్లిదండ్రులకు తొందరపడవద్దని సాగర్‌కు నచ్చ చెప్పారు. దీంతో ప్రేమించిన అమ్మాయితో పెళ్లి జరగదేమోనని మనస్తాపం చెందిన సాగర్ మంగళవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటింభీకులు సిర్పూర్ (టి) సివిల్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి జగన్నాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీన్‌కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ

### -టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నెల అశోక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వన్నెల అశోక్ అన్నారు. బుధవారం తలమడుగు మండలంలోని లింగి గ్రామంలో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చెస్తానని చెప్పి చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు మోసం చేయడం తప్ప రైతులకు చేసింది ఏమి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారం, మోహన్, అశోక్, రాజవల్లి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## సకల సౌకర్యాలతో సర్కార్ బడులు

జైనథ్, ప్రభాతవార్త:




మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థులతో కలిసి గ్రామంలో గడపగడపకు బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ చిక్టే మాట్లాడారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా సర్కార్ బడిలో పదిహేను లక్షల విలువైన డిజిటల్ ఇంటిగ్రేటెడ్ ప్యాట్ ప్యానల్‌తో కూడిన డిజిటల్ క్లాస్ రూములు, ఏడు లక్షలతో డైనింగ్ టేబులు, అదనపు తరగతి గదులు, బడికి సంధించిన అన్ని సకల సౌకర్యాలతో సమకూరుతున్నాయని తెలియజేశారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనిగెల నారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పోలవేణి ఆడేల్లు, ఉపాధ్యాయురాలు మంజుష, జ్యోతి ఉపాధ్యాయులు పెంటపర్తి ఊశన్న, సంతోష్, నాందేవ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలో అన్ని సౌకర్యాలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని జడ్పీహెచ్ఎస్ తలమడుగు ప్రధానోపాధ్యాయులు వినోద్ రెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఐదవ రోజు బడిబాట కార్యక్రమంలో భాగంగా తలమడుగులో జడ్పీహెచ్ఎస్ తలమడుగు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామాలలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలపై గ్రామస్తులకు ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, ఉపాధ్యాయులు అవగాహన కల్పిస్తూ పాఠశాలలో చేరాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డితో పాటు సీనియర్ ఉపాధ్యాయులు మురళీధర్ రాజేందర్, ప్రైమరీ పాఠశాల టీచర్లు పద్మ, సంధ్యారాణి పాల్గొన్నారు.




## హామీలు అమలుచేయని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో టీపీసీసీ కార్యవర్గ సభ్యురాలు, ఉట్నూర్ జడ్పిటిసి చారులత రాథోడ్ పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలపై విమర్శల వర్షం కురిపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులపై చిన్నచూపు చూస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో రైతులు, ప్రజలు పాల్గొనడం లేదు అని అన్నారు. అబద్ధపు హామీలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్సవాలు నిర్వహిస్తున్నారని, ఎన్నికల సమయంలో ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని అన్నారు. సదర్మాట్ బ్యారేజ్ నుంచి ప్రత్యేక కెనాల్ ద్వారా ఖానాపూర్ రైతులకు సాగునీరు, రెవెన్యూ డివిజన్, మహిళా డిగ్రీ కళాశాల, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లాంటి హామీలను నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. కడెం ప్రాజెక్టు వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించలేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. ప్రజలు తప్పక కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ది చెబుతారని అన్నారు. మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ హోదా సాధించేదాకా పోరాటం ఆగదు

### - మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఐక్య పోరాటాల ద్వారానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ఎస్టీ హోదా సాధించుకుందామని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే అన్నారు. బుధవారం తలమడుగు మండలంలోని బరంపూర్‌లో మాలీ పటేళ్ల సంఘ సమావేశానికి హాజరై ప్రసంగించారు. గ్రామ అధ్యక్షులు, మాలీ పటేళ్లు మాలీలను ఏకతాటిపైకి తేవాలని సంఘటితంగా ఉంటేనే కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు మాలీలకు ఎస్టీ హోదా విషయమై తీర్మానం చస్తారని, గత 22 సంవత్సరాల పోరాటానికి అప్పుడే న్యాయం జరిగి ఎస్టీ హోదా లభించి మాలీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకెళ్లగలుగుతారన్నారు. ఈనెల 9న తాంసి, తలమడుగు మండలాల రెవెన్యూ మండలాధికారులు , ఎస్పైలకు కలిసి మాలీ సంఘ అధ్యక్షుల సంతకాలతో కూడిన వినతి పత్రాలు అందిస్తామని తెలిపారు. ఈసమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న, షెండే కుచులాపూర్ మహాజన్ విలాస్ షెండే, బరంపూర్ మహాజన్ వినోదన, గురుసులే, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అంబేకకర్ చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట్రంగే అనిల్, ఉత్తం మాందాడే, రమేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం.. తెలంగాణ తల్లికి శాపం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని చోట్ల దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్ వద్ద కేవలం విద్యుత్ కాంతులతో మాత్రమే సరిపెట్టుకున్నారు. దశాబ్ది ఉత్సవాలలో తెలంగాణ తల్లికి ఒక్క పూలమాల కూడా వేయలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతోంది. ఎవరైనా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేయాలంటే అక్కడ స్టాండు విరిగిపోయి ఉంది. పైకి ఎక్కరాదు. ప్రస్తుతం ఎవరైనా ముఖ్య నేతలు వచ్చి తెలంగాణ తల్లికి పూలమాల వేయాలంటే పైకి ఎక్కలేనటువంటి పరిస్థితి. గతకొన్నేళ్లుగా ఈ స్టాండ్ విరిపోయినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మరి బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా తెలంగాణ తల్లి వద్ద నూతన స్టాండ్ ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది. ఈవిషయంపై మండల వాసులు సైతం చర్చించుకుంటున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

### వచ్చామా.. ఫోటో తీసుకొని వెళ్లిపోయామా అన్నట్టు

## బడిబాట కార్యక్రమం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యం వహిస్తున్నారు. జూన్ 12 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. బడిబాట ముఖ్యలక్ష్యం బాల బాలి కార్మికులను విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలలు చేర్పించాలి, బడిబయట ఉన్న వారిని గుర్తించి వారికి పాఠశాల యొక్క మౌలిక వసతుల గురించి అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించాలి, అన్ని గ్రామాలలో ఇంటింటికీ సర్వే నిర్వహించి ర్యాలీలు కరపత్రాలు పంపిణీ చేయడం అలాంటి కార్యక్రమాలలో భాగమే. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సదుపాయాలు, మెరుగైన చదువు గురించి వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసుకొని వివరించాలి. చదువుపై విద్యార్థులకు చైతన్య పర్చాలి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా బడిబాట కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన ఉపాధ్యాయులు ఎవరితోనో చర్చించకుండా గ్రామ పటేల్, దేవరిలతో సమావేశం నిర్వహించి తీర్మానం చేసి వేరే వారిలతో సంతకాలు పెట్టించుకుంటున్నారు. బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించకపోగా ప్రశ్నించే వారికి ఎదురు దాడికి దిగుతున్నారు. వచ్చామా ఫొటో తీసుకొని వెళ్లిపోయామా అన్నట్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యవహరిస్తున్నారు.

## అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంరాజ్ ఉపాధ్యాయుడు శివాజీ, సభ్యులు సునీల్, కోర్ కమిటీ సభ్యులు ఉత్తం, లహుదాస్, మాజీ మండల అధ్యక్షులు ఎస్ శివాజీ నాయకులు దిలీప్, రాజవర్ధన్, లక్ష్మణ్, దత్త, నాగరాజ్, దత్త, నాగోరావు, దయానంద్ పాల్గొన్నారు.

## వడదెబ్బతో యువకుడు మృతి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

వడదెబ్బతో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని దుబ్బగూడ గ్రామంలో జరిగింది. కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుబ్బగూడ గ్రామానికి చెందిన ఆడ హనుమంత్‌రావు, రాధాబాయి దంపతుల పెద్ద కొడుకు ఆడ దినేష్ (19) మంగళవారం దినమంతా ఎండలో తిరుగుతూ ఉండేనాని, బుధవారం తెల్లవారు జమున వాంతులు, విరేచనాలు చేయడంతో కుటుంబీకులు వెంటనే మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుడిని ఇంటికి రప్పించి వైద్యం చేయించిన ఫలితం లేకుండా పోయిందని, పరిస్థితి విషమించడంతో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించే లోపు ఇంట్లోనే మృతి చెందినట్లు తెలిపారు. చేతికొచ్చిన కొడుకు వడదెబ్బతో మృతి చెందడంతో కుటుంబీలకు రోధనలు మిన్నంటాయి. దుబ్బగూడ గ్రామంలో విషదఛాయలు అలుముకున్నాయి.

# సింగరేణి అధికారుల సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి అధికారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సింగరేణి అధికారుల సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ బుధవారం ఒకన ప్రకటనలో కోరారు. మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సింగరేణి అధికారుల తరుపున విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్స రాలుగా మా న్యాయమైన డిమాండ్లకు ఆమోదం లభిస్తున్నా అమలుకు నోచుకోవడం లేదని, పలుమార్లు సంస్థసీఎండీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా సానుకూలత వ్యక్తం చేశారని, మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సింగరేణి ఎన్.సి.డ.బ్ల్యూ.ఏ ఉద్యోగుల మాదిరిగా ఐఐటి/ఐఐఎంలలో చదివే సింగరేణి అధికారుల పిల్లలకు సైతం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అధికారులకు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి లాప్‌టాప్‌లుమంజూరు చేయాల్సి ఉండగా సింగరేణిలో ఒకే ఒకసారి ఏడేళ్ల క్రితం ఇచ్చారపి, వెంటనే కొత్త లాప్‌టాప్‌లు అందజేయాలని కోరారు. సింగరేణి ఎన్.సి.డ.బ్ల్యూ.ఏ ఉద్యోగుల మాదిరిగా అధికారులకు సైతం పూర్తిస్థాయి గృహ అవసరాలను విద్యుత్ ఉచితంగా అందజేయాలని అన్నారు. పర్ఫామెన్స్ రిలెటెడ్ పై 2021-22 వెంటనే చెల్లించడంతో పాటు తమ పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కారయ్యేలా సంబధిత అధికారులను ఆదేశించాలని కోరారు.

# ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

**-దుర్గం చిన్నయ్య మహిళల జోలికి వస్తే బుడిద చేస్తాం**

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రొడ్డ శారద హెచ్చరిక**




బెల్లంపల్లి, ప్రభాతవార్త

అరిజన్ డైయిరీ డైరెక్టర్ సెజల్‌ను లైంగికంగా వేదించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రొడ్డ శారద, టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. గత మూడు నెలలుగా బెల్లంపల్లి ఎమ్మెల్యే అతని అనుచరులు సెజల్‌ను ఆర్థికంగా శారీరకంగా వేధించారని ఆమె తెలిపారు. సెజల్ పై కీచక చర్యలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై, అతని అనుచరులపై పోలీస్ అధికారులు ఎందుకు కేసులు పెట్టడం లేదని ఆమె ప్రశ్నించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ దేశ రాజదాని ఢిల్లిలో సెజల్ ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. సెజల్ సంఘటనను సుమోటోగా తీసుకొని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై పోలీసులు కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మహిళల జోలికి వస్తే బూడద చేస్తామని వారు హెచ్చరించారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని వారు డిమాండ్ చేశారు. అరిజిన్ డెయిరీ కంపెనీలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వాటా ఎంత స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని ఎమ్మెల్యే ‌హిళలను అనేక విధాలుగా వేధించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎమ్మెల్యే పై పోలీసులు కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నాతరి ఎల్లయ్య, ఎలుక ఆకాష్, రొడ్డ శ్యాం, వేముల కృష్ణ, ఎల్పుల రోహిత్, బండి లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిటిసి నిధులతో బోర్ మంజూరు...

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్న లింగాపూర్ గ్రామంలో ఎంపీటీసీ బైరినేని రాము నిధులతో తంగళగడ్డలోని స్మశాన వాటికకు బోర్, మోటార్ మంజూరు కాగా బోర్ వేయుటకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంపీటీసీ నిధులు దాదాపు రూ.1.90 లక్షలతో బోరు మోటారు మంజూరు చేసి వేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిటిసి రాము తంగలగడ్డ నివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ శ్యాగ యాదగిరి, శ్యాగ రవి, కొమురయ్య, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు తక్షణమే అమలు చేయాలి

**-ప్రజా గర్జన సభను విజయవంతం చేయాలి**

**-సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య**

నస్పూర్, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్సార్పీ-1 పై బ్రాంచ్ కార్యదర్శి మోత్కూరు కొమురయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల మారుపేరే సమస్యను పరిష్కరించాలని కారుణ్య నియామకాల్లో డిపెండెంట్ల వయో పరిమితి 40 సంవత్సరాలు చేసి పెండింగ్‌లో ఉన్న వారికి ఉద్యోగాలను కల్పించాలని అన్నారు. మే 19,20 తేదీల్లో జరిగిన 11వ వేతన ఒప్పందంలో మైరుగైన వేజ్ బోర్డు సాధించడంలో ఏఐటియూసి పాత్ర గణనీయమని అన్నారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో పెరిక్స్ పైన ఇన్‌కంటాక్స్‌ను యాజమాన్యమే భరించాలన్నారు. గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు ఇన్ కాంటాక్స్ రద్దు చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా సీతా రామయ్య గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభి స్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు, సింగరేణిలో ప్రైవేటీ కరణ, కాంట్రాక్టీకరణకు వ్యతి రేకంగా ఈ ను 11న సిపిఐ, ఏఐటీ యూసి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్వహించే ప్రజా గర్జన బహిరంగ సభను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు ఎస్ కే.బాజీ సైదా, కే.వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి కొట్టే కిషన్ రావు, నాయకులు చంద్రమోహన్, గునిగంటి నరసింగారావు, దాడి రాజయ్య, అఫ్రోజ్ ఖాన్, మురళి చౌదరి, లక్ష్మణ్, వేణు, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి లక్ష్య సర్టిఫికెట్

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి మరో అరుదైన గుర్తింపు లభించింది. నేషనల్ హెల్త్ మిషన్ వారు ప్రకటించిన ఫలితాల్లో లేబర్ రూమ్ విభాగంలో 86 శాతం మెటర్నటీ ఆపరేషన్ థియేటర్ విభాగంలో 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లక్ష్య సర్టిఫికేషన్‌లో ప్రసూతి విభాగంలో రెండు అంశాలపై లేబర్ రూమ్, మెటర్నటీ ఆపరేషన్ థియేటర్లో గర్భిణీలకు అందిస్తున్న సేవలు, సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్స్ రైట్స్, ఇన్పుట్స్, సపోర్ట్ సర్వీస్, క్లినికల్ సర్వీసెస్, ఇన్ఫెక్షన కంట్రోల్, క్వాలిటీ మేనేజ్మెంట్, అవుట్ కమ్స్ ఇలా 8 అంశాలపై నేషనల్ టీం పరిశీలించి మార్కులు వేశారు. ప్రతి విభాగంలో 100 మార్కులకు గాను 86 శాతంతో లక్ష్య సర్టిఫికెట్ పొందింది. ఈ సర్టిఫికేషన్ పొందడం వల్ల సంవత్సరానికి 3 లక్షల బహు మతిని అందజేస్తారు. ఇలా మూడు సంవత్సరాలు ఇస్తారు. ఈ నగదు బహుమతిని దవాఖాన అభివృద్ధి కొరకు వాడుకోవాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా మెడికల్ సూపరిండెంట్ మహేష్‌రావు మాట్లాడుతూ మంత్రు లు కేటీఆర్, హరీష్‌రావు, ఎమ్మెల్యే రమేష్‌బాబు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రోత్సాహం వల్లనే ఈ సర్టిఫికెషన్ సాధించగలిగామన్నారు. వైద్యులు, సిబ్బంది అందించిన సహకారం ఎనలేనిదన్నారు.

# ప్రజా గర్జన సభను విజయవంతం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ప్రజా గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జూన్ 11న కొత్తగూడెంలో జరగబోయే ప్రజా గర్జన పోస్టర్ బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గర్జన ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పాల్గొంటున్నట్టు తెలిపారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని, అదేవిధంగా సింగరేణి ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణకు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అర్హులైన వారందరికి కొత్త రేషన్ కార్డులు డబుల్ బెడ్‌హ రూమ్ ఇండ్లు దళిత బంధు పారదర్శకంగా కలెక్టర్లు ద్వారా ఎంపిక చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగ భృతి 3000 చెల్లించాలని అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్నా 11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు ఇవ్వాలని, తదితర సమస్యలపై ప్రజా గర్జన నిర్వహించడం జరుగుతుందని అని ప్రజాగర్జన సభకు కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులుఎ మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల అండతో అధికారం చేజిక్కేనా..

- నిర్మల్ జిల్లాలో పోటా పోటీగా భారాసా, భాజాపా
- ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహం పన్నుతున్న నాయకులు
- ఓటరు నాడిని పసిగట్టేందుకు రెండు పార్టీల ప్రయత్నాలు
- సమస్యల పరిష్కారం కోసం పర్యటనలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

వచ్చే ఎన్నికల్లో తాము ఎలాగైన గెలువాలనే పట్టుదలతో పార్టీలు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి. దీనికోసం నిర్మల్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ముఖ్యంగా యువకులు అధిక సంఖ్యలో ఉండ డంతో ఇరు పార్టీల నాయకులు వారిని కలుస్తూ తమ ఉనికిని చాటు కుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైన అధికారం చేజిక్కించుకోవాలన్న ఆలోచనలో భారాసా, భాజాపాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే పలు సంఘాల నాయకులను, సంఘ సభ్యులను తమవైపు ఆకర్షించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ముదిరాజ్ సామాజిక వర్గంలో మంచి పట్టు ఉన్న యువకులు ఉండడంతో వారిని ఎలాగైన తమవైపు తిప్పుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈసారి రెండు పార్టీలైన భాజాపా, భారాసాలు పోటా పోటీగా నిలువడం ఖాయమని ప్రజలు చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి భాజాపాలోకి చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని పలువురు అనుకుంటున్నారు. అయితే అధికారంలో ఉన్న భారాసా పార్టీ, నిర్మల్ జిల్లాకు చెందిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి జిల్లాలో మంచి పట్టు ఉంది. ఈ రెండు పార్టీల నాయకులు వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావడానికి ఇప్పటి నుంచే పలు సంఘాలను, యువకులను, పట్టణంలోని పలు సమస్యలను పరిష్కరించేందుకు పర్యటనలు చేస్తు న్నారు. అంతేకాకుండా ముఖ్యంగా రైతుల సమస్యలను పరిష్కరించడానికి పల్లెల్లో పర్యటనలు చేస్తూ అక్కడి సమస్యలను తెలుసు కుంటున్నారు. వారి సమస్యలు పరిష్కరించడానికి ఇరు పార్టీల నాయకులు ఆరాట పడుతున్నారు. ఓటరు నాడిని పసి గట్టేందుకు రెండు పార్టీల నాయకులు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతీ ఒక్కరిని తమవైపు ఆకర్షించుకునేందుకు పర్యటనలు కూడా చేపడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైన అధికారం దక్కించుకోవడం కోసం ఓటర్లను తమవైపు ఆకర్షించుకునేందుకు ఎన్నికల వ్యూహాన్ని రచిస్తున్నారు. అయితే ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యువకులు తెలంగాణ రాష్ట్రంలోని ఇరు పార్టీల నాయకులతో కలిసి వారి మెప్పును పొంది ఉన్నారని కూడా చెప్పవచ్చు. ముదిరాజ్‌లకు రాష్ట్ర నాయకులే కాకుండా జిల్లా మొత్తంలో ముదిరాజ్ సంఘాల నాయకులతో మంచి దగ్గరి సంబంధాలు కొనసాగిస్తున్నారన్న విషయం తెలిసిందే. ఏది ఏమైన వచ్చే ఎన్నికల్లో ఎలాగైన అధికారం దక్కించుకునేందుకు ఇరు పార్టీల నాయకులు తమ బల ప్రదర్శనను చాటు కుంటున్నారు.

# కుల వృత్తులను ప్రోత్సహించేందుకు 1 లక్ష రూపాలయ ఆర్థిక సహాయం పథకం

## ... రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

కుల వృత్తులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం బీసి కుల వృత్తులకు లక్ష రూపాలయ ఆర్థిక సహాయం పథకాన్ని ఈనెల 9న ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధ వారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా సంగారెడ్డి నుండి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, బీసి సంక్షేమశాఖల





అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ బీసి కుల వృత్తులకు 1 లక్ష రూపాలయ ఆర్థిక సహాయం పథకాన్ని ఈనెల 9న ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటున్నామని. ఈ పథకంలో భాగంగా ఆన్‌లైన్‌లో అందిన దరఖాస్తులపై విచారణ చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులను గుర్తించాలని, ప్రతీనెల దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. విచారణ చేపట్టిన లబ్దిదారుల జాబితా జిల్లా ఇంచార్జి మంత్రి అమోదం పొందిన తర్వాత వెబ్‌సైట్‌లో ఉంచాలని, జాబితా వరుస ప్రకారం ప్రతి నెల పారదర్శకంగా ఆర్థిక సహాయం పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మాట్లాడుతూ బీసికుల వృత్తుల వారిగా కుటుంబంలో ఒకరికి చొప్పున ప్రభుత్వం 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని ఈ అవకాశాన్ని అర్హులైన అర్హులైన అభ్యర్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కళ్యాణలక్ష్మి మినహాయించి ప్రభుత్వ పథకాల ద్వారా 50 వేల రూపాలయ కంటే ఎక్కువగా లబ్ది పొందని వారికి ఇందులో ప్రధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 2వ విడత గొర్రెల పంపిణిలో ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్‌ను గ్రౌండ్ చేసి వారి ఫోటోలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయానలి తెలిపారు. ఈనెల 14న నిర్వహించనున్న వైద్య దినోత్సవం సందర్భంగా ప్రతి నియోజకవర్గానికి అదనంగా 1 లక్షల రూపాయల నిధులు వైద్యశాఖ నుండి విడుదల చేస్తామని , పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. వైద్యశాఖలో మంచి పనితీరు నకబరిచిన అధికారులకు ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు , జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది

## -ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

జిల్లా వాసుల చిరకాల ఆకాంక్ష అయిన పెన్‌గంగా ప్రాజెక్టు పనులను ప్రారంభించి, వేలాది ఎకరాలకు సాగు నీరు అందించడానికి ప్రాజెక్టు నిర్మాణం చేపడు తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన సాగునీటి దినోత్సవానికి



ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సాగునీటి రంగంలో ప్రగతి ప్రవాహం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. నీటి పారుదల శాఖ ద్వారా చేపట్టిన ప్రగతి పనుల వివరాలను ఈఈ రవీందర్ చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రౌత్ మనోహర్, మావల తహసీల్దార్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎన్టీఆర్ స్టేడియంలో చేప ఆహార ఉత్పత్తుల మేళా

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

ఈనెల 8వ తేదినుంచి 11వ తేది వరకు నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ (చేప ఆహార ఉత్పత్తుల మేళ) నిర్వహిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా చేపల పులుసు, చేపల ఫ్రైతోపాటు వివిధ రకాల చేపల వంటకాలు ఫిష్ రవ్వ, ఫిష్ పకోడి, ఫిష్ బిర్యాని, ఫిష్ ఫింగర్, ఫిష్ కట్లెట్స్, ప్రాన్స్ పకోడి, ప్రాన్స్ పలావ్ వంటివి జిల్లా వాసులకు అందుబాటులోకి తెచ్చే విధంగా ఫిష్ స్టాళ్లను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఇళ్లు నిర్మించి- నీటి సమస్యలు తీరుస్తా

## - మూడవసారి దీవించండి

## - ఎమ్మెల్యే రేఖాశ్యాం నాయక్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*



పెంబి మండలం వేణునగర్ గ్రామంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ పర్యటించారు. పల్లె పల్లెకు కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఎమ్మెల్యే గ్రామస్థులతో కూర్చుని గ్రామ సమస్యలను ఆరాతీశారు. గ్రామంలో నీరు రావడం లేదని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సదరు అధికారిణి అక్కడే ఎమ్మెల్యే నిలదీశారు. గ్రామస్థులకు పక్కా ఇళ్లు నిర్మించి గ్రామంలో నెలకొన్న మిషన్ భగీరథ నీటి సమస్యను తీరుస్తానని హామీనిచ్చారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో కొత్తకొత్త వారు వస్తున్నారని, ఎవరు అభివృద్ధి చేస్తున్నారో ప్రజలు గుర్తించాలని అన్నారు. మీరు ఆశీర్వదిస్తే మూడవసారి ఎమ్మెల్యే అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్‌రెడ్డి, ఎంపిడివో సుధాకర్, వైస్ ఎంపిపి గంగారెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాస్, సుధాకర్, మహేంధర్, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు రేంజర్ల సుజాత, సీనియర్ నాయకులు సొన్న రాజేంధర్, విలాస్, గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో నీటి కష్టాలు తొలిగిపోయాయి

## -బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

## -ఘనంగా సాగునీటి దినోత్సవ వేడుకలు

*బోథ్, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రం సాధించి 10 ఏండ్లలో అడుగుపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్‌లో నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగునీటి దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిఆ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లికి నివాళులు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శాసన సభ్యులు రాథోడ్ బాపురావుకి ఎస్ఈ స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్ర నీటి ప్రగతి యొక్క డాక్యుమెంటరీని వీక్షించారు. అనంతరం సాగునీటి రంగంలో ప్రతి ప్రవాహం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శాసన సభ్యులు రాథోడ్ బాపురావు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తాగు నీరు, సాగు నీరు లేక అనేక మంది ఆత్మహత్యలు ఉండేవని నేడు సాధించి తెచ్చిన స్వరాష్ట్రంలో నీరు కష్టాలు పూర్తిగా తొలిగిపోయి ప్రజలు ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, ఎఎంసీ చైర్మన్ రుక్మణ్‌సింగ్, వైస్ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లింబాజీ, సర్పంచ్ సురేందర్ పాల్గొన్నారు.

# కార్పోరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

కార్పోరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ సంక్షేమశాఖ అధికారి వి.రాజేశ్వర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి జిల్లాకు చెందిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులకు ఈనెల 11వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదివి పదో తరగతిలో 7 జిపిఎ ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు డబ్లుడబ్లుడబ్లు.తెలంగాణ ఇపాస్.సిజిజి.జీవోవి.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.